Namasthe Telangana 02 13/05/14

# చెన్నై చేరుకున్న మెట్రో బోగీలు..

## కోరియా నుంచి చెన్నై పోర్టులో దిగుమతి

## కస్టమ్స్ క్లియరెన్స్ అనంతరం పయనం..

## రాత్రే బయలుదేరిన కోచ్‌లు.. వారం రోజుల్లో నగరానికి



సిటీబ్యూరో, టీమీడియా : మెట్రోరైలు బోగీలు సోమవారం చెన్నైకి చేరుకున్నాయి. మూడు బోగీలతో కూడుకున్న పూర్తి స్థాయి రైలు చెన్నై పోర్టులు దిగుమతి అయ్యింది. బోగీల దిగుమతి అనంతరం కస్టమ్స్ క్లియరెన్స్ ఇతర లాంఛనాలను పూర్తి చేశారు. ఫోర్ట్ నుంచి బోగీలను రోడ్డుమార్గంలో హైదరాబాద్ తెప్పించడానికి ప్రత్యేక ట్రక్కుల్లో లోడింగ్ చేశారు. సోమవారం రాత్రికే బోగీలు హైదరాబాద్‌కు బయలుదేరాయి. వారం రోజుల ప్రయాణం అనంతరం బోగీలు హైదరాబాద్‌కు చేరుకుంటాయి. వీటిని ఉప్పల్ డిపోలో దిగుమతి చేయనున్నారు. బోగీలను కొరియాకు చెందిన హ్యుందాయ్ రోటెమ్ సంస్థ తయారు చేసిన విషయం విధితమే. ఏప్రిల్ రెండు వారంలో ఎల్ అండ్ టీ అధికారుల సమక్షంలో టెక్ట్ ట్రాక్‌లో ప్రాథమికంగా ట్రయల్‌రన్ నిర్వహించిన అనంతరం బోగీలు చెన్నైకి బయలుదేరాయి. బోగీలు చేరుకున్న అనంతరం డిపోలో ట్రయల్‌రన్ నిర్వహిస్తారు. బోగీలను రైల్వే సాంకేతిక నిపుణుల బృంధం ప్రత్యేకంగా పరీక్షిస్తుంది. వారి అప్రూవల్ లభించిన తర్వాతే బోగీలను ట్రాక్‌మీదికి అనుమతిస్తారు. తర్వాత నాగోలు మెట్టుగూ మార్గంలో ట్రయర్‌రన్ నిర్వహిస్తారు. నాగోలు మెట్టుగూడ మార్గంలో 7 కిలోమీటర్ల మేర ట్రాక్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. స్టేషన్ల నిర్మాణం కుడా చురుగ్గా సాగుతోంది. ఒక్క విద్యుదీకరణ పనులు మాత్రమే మిగిలి ఉన్నాయి. వీటిని కూడా త్వరలోనే పూర్తి చేసి ట్రయల్ రన్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి టీమీడియాకు తెలిపారు.